# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 20, మే, 2015

స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం శివారు సింగం చెరువు తాండాలో పర్యటించారు. దాదాపు 100 ఇండ్ల తాండాలొ ఇరుకు గదుల్లో నివసిస్తున్న గిరిజనుల దీనస్థితిని స్వయంగా పరిశీలించారు. జి ప్లస్ 2 విధానంలో గిరిజనులందరికి రెండు బెడ్ రూముల ఇండ్లు కట్టిస్తామని హామి ఇచ్చారు. రేపటి నుండే సర్వే నిర్వహించి డిజైన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎంతో గొప్ప పేరున్న హైదరాబాద్ నగరంలో బస్తీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పైన పటారం లోన లొటారం అనే చందంగా తయారయ్యిందన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికే ప్రభుత్వం బయలు దేరిందన్నారు. అయితే ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వం కూడా ఏమి చేయలేదని చెప్పారు. కనీసం చెట్టు నాటడానికి గజం స్థలం కూడా బస్తీల్లో దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల వెడల్పుకు, పేదల ఇండ్ల నిర్మాణానికి, నాలాలు సక్రమంగా నిర్వహించుకునేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.

కార్యక్రమంలో ఎంపి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రభాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, జీహెచ్ఎంసి కమిషనర్ సోమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం